నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
10 | శనివారం 11 మే 2024 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

ఓటరు చైతన్య గీతం సీడీ ఆవిష్కరణ

నస్పూర్, మే 10 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన కవి, రచయిత, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ రచించిన 'ఓటేద్దాం రండి' అనే ఓటరు చైతన్య గీతం సీడీని శుక్రవారం తన కార్యాలయంలో కలెక్టర్ బదావత్ సంతోష్ విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లలో చైతన్యం తీసుకురావడానికి ప్రత్యేక గీతాన్ని రాయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ యోగేశ్వర్‌ను అభినందించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయంఅడ్మినిస్ట్రేషన్ అధికారి రాజేశ్వర్ పాల్గొన్నారు.

సీడీ విడుదల చేస్తున్న మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్

కేటీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి

- గడ్డం ఫ్యామిలీ ఓట్ల కోసం కోట్లు గుమ్మరిస్తున్నది
- ఎన్నికల కమిషన్ ఈ అంశంపై దృష్టి పెట్టాలి
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాలి
- నేటి కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ విప్ బాల్క సుమన్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాల్క సుమన్

బాల్క సుమన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బెజ్జాల గ్రామ యువకులు

చెన్నూర్, మే 10 : మోస పూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. శుక్రవారం చెన్నూర్ పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శనివారం చెన్నూర్‌లో నిర్వహించే కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలనే ఉద్దేశంతో మాజీ మంత్రి కేటీఆర్ ఇక్కడకు వస్తున్నారని ఆయన తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చిందో? ఎవరు పోటీ చేస్తున్నారో? ప్రజలందరికీ తెలుసని, ఆ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఏం మాట్లాడిందో.. ఇప్పుడేం చేస్తుందో ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ఆనాడు కేసీఆర్‌ది కుటుంబ పాలన అన్నారని, మరి ఇప్పుడు గడ్డం కుటుంబం చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీని పెట్టి కొట్లాది రూపాయలను కుమ్మరించి, ప్రజా తీర్పును వాళ్లకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వారు కుటుంబ రాజకీయాలు చేస్తూ ఈ ప్రాంత దళిత నాయకులను తొక్కేస్తున్నారని మండిపడ్డారు. గడ్డం ఫ్యామిలీ దుర్మార్గాలకు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వేల కోట్ల ఆస్తులు, డబ్బులు ఉన్నాయనే అహంకారంతో ఓటుకు రూ. రెండు వేల నుంచి రూ. ఐదు వేల దాకా పంచి గెలవాలని చూస్తున్నారని, ఇప్పటికే ఊరూరికీ మద్యం పంపించారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు. సౌమ్యుడు, సుదీర్ఘమైన రాజీయ అనుభవున్న, సింగరేణి కార్మికునిగా పని చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణులంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీపీ మంత్రి బాపు, జడ్పీటీసీ మోతె తిరుపతి, చెన్నూర్, కోటపల్లి వైస్ ఎంపీపీలు వెన్నపురెడ్డి బాపు రెడ్డి, వాల శ్రీనివాస్‌రావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, జోడు శంకర్, తుమ్మ రమేశ్, జగన్నాథుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ బెల్లకొండ కరుణాసాగర్‌రావు, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

రామకృష్ణాపూర్, మే 10 : జైపూర్ మండలం బెజ్జాల గ్రామానికి చెందిన పలువురు యువకులు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం క్యాతనపల్లి మున్సిపాలిటీలోని తన స్వగృహంలో బాల్క సుమన్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నేడు చెన్నూర్‌కు రామన్న

- బహిరంగ సభలో ప్రసంగించనున్న కేటీఆర్
- ఏర్పాట్లు పరిశీలించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్

చెన్నూర్, మే 10 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చెన్నూర్ పట్టణంలో శనివారం పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు హెలీక్యాప్టర్ ద్వారా ఇక్కడికి చేరుకుంటారు. మొదట పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా బయలు దేరి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించే భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ మేరకు బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఈశ్వర్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొంటారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

తెలంగాణకు బీఆర్ఎస్సే శ్రీరామరక్ష

- కారు గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్‌ను ఓడించాలి
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్
- హాజీపూర్‌లో ముఖ్యకార్యకర్తల సమావేశం
- ద్వారకలో 70 మంది చేరిక

ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు విజిత్ రావు

హాజీపూర్, మే 10 : తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్సే శ్రీరామ రక్ష అని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారుకు గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. గురువారం రాత్రి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావుతో కలిసి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చిన కాంగ్రెస్, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ఆ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటన్నింటినీ రద్దు చేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మొగిళి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాధద వరపు జీవన్‌రావు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు నయీం పాషా, మాజీ వైస్ ఎంపీపీ మందపెల్లి శ్రీనివాస్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గొల్ల శ్రీనివాస్, ఎంపీటీసీ జాడి వెంకటేశ్, మాజీ సర్పంచ్‌లు జాడి సత్యం, నాయకులు మంచాల శ్రీనివాస్, లగిశెట్టి రాజయ్య, బేర పోచయ్య, గడ్డం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు..

బీఆర్ఎస్‌లో చేరిక

దండేపల్లి,మే 10 : మండలంలోని ద్వారక గ్రామానికి చెందిన 70 మంది శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పెద్దపెల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యువత పార్టీ కోసం మరింత కష్టపడి పనిచేయాలన్నారు. కేసీఆర్ సర్కారు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. మాజీ జడ్పీటీసీ భూక్యా యశ్వంత్‌నాయక్ బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ నాయకుడు విజిత్‌రావు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అనిల్, నాయకులు వెంకటరమణ, వెంటకేశ్, రాజన్న, హరీశ్, అంజన్న పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ విఠల్

బీఆర్ఎస్‌లో చేరికలు

కాగజ్‌నగర్, మే 10 : మండలంలోని అంకూసాపూర్, చింతగూడ గ్రామాలకు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదిలాబాద్ ఎమ్మెల్సీ విఠల్ వీరికి శుక్రవారం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కొప్పుల గెలుపు ఖాయమైంది

- అర చేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్‌ను ప్రజలెవ్వరూ నమ్మరు
- మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు
- శ్రీరాంపూర్‌లో బీఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ



ఆర్కే-6కాలనీలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు

శ్రీరాంపూర్ కాలనీలో బైక్ ర్యాలీలో పాల్గొన్న దివాకర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు

శ్రీరాంపూర్, మే 10 : తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని, కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తారని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం శ్రీరాంపూర్ కాలనీ బ్యాంక్ గ్రౌండ్ నుంచి బీఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. శ్రీరాంపూర్ కాలనీ, ఆర్కే 6 గుడిసెలు, కృష్ణాకాలనీ, ఆర్కే6 కాలనీ మీదుగా సీసీసీ టౌనౌషిప్, సుందరయ్య నగర్, షిర్కే గోదావరికాలనీ, నాగార్జునకాలనీ, నస్పూర్ కాలనీ మీదుగా సీసీసీ కార్నర్, విలేజ్ శ్రీరాంపూర్ నుంచి శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్ వరకు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని తీర్మానించుకున్నారని చెప్పారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో కొప్పుల ఈశ్వర్ గెలుపు ఖాయమైందన్నారు. అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గుంట జగ్గయ్య, రాజేశం, టీబీజీకేఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మేరుగు పవన్, కౌన్సిలర్లు మాజీ చైర్మన్ ఇసంపెల్లి, ప్రభాకర్, వంగ తిరుపతి, పంబాల గంగాఎర్రయ్య, బేర సత్యనారాయణ, హైమద్, జనార్దన్, టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకులు కే సురేందర్‌రెడ్డి, పొగాకు రమేశ్, అన్వేష్‌రెడ్డి, రఫీక్‌ఖాన్, గోపతి తిరుపతి, రవిగౌడ్, ఎల్లయ్య, గర్సె రామస్వామి, భీమయ్య, దగ్గుల మధు, కాటం రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి పచ్చి అబద్ధాలు

కాంగ్రెస్ పచ్చి అబద్ధాలతో ప్రజలను మోసం చేసిందని, ఏ ఒక్క హామీనీ అమలు చేసింది లేదని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు కోరారు. శుక్రవారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంపూర్ ఏరియా 3 వార్డు, ఆర్కే 6 కాలనీ, 4వ వార్డు కృష్ణాకాలనీలో కౌన్సిలర్ పంబాల గంగా ఎర్రయ్య, పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్యతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. దివాకర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచ్ గుంట జగ్గయ్య, జక్కుల రాజేశం, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి మేరుగు పవన్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు గరిసె రామస్వామి, కౌన్సిలర్లు వంగ తిరుపతి, మాజీ ఎంపీటీసీ గుమ్మడి శ్రీనివాస్, రాయలింగు, నాయకులు గరిసె భీమయ్య, మోహన్, కాటం రాజు, తిరుమల్‌రావు, బింగి రాజేశం, కొల్లూరి తిరుపతమ్మ, తిరుమల, స్వప్న పాల్గొన్నారు.

12,13న వేతనంతో కూడిన సెలవులు

నస్పూర్, మే 10 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 12, 13వ తేదీల్లో జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

కాగజ్‌నగర్, మే 10 : పార్లమెంట్ ఎన్నికల్లో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్, సహాయ ఎన్నికల అధికారి దీపక్ తివారీ అన్నారు. కాగజ్‌నగర్ ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈసీఐఎల్ ఇంజినీర్లతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు. సెక్టార్ అధికారులు, మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

ఆసిఫాబాద్ టౌన్, మే 10 : ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ 001-ఆదిలాబాద్ (ఎస్టీ) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సిర్పూర్, ఆసిఫాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్లలోని పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో 320 పోలింగ్ కేంద్రాలకుగాను 40 రూట్లుగా విభజించి 40 మంది సెక్టార్ అధికారులు, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 356 పోలింగ్ కేంద్రాలకు 51 రూట్లు విభజించి 501 మంది సెక్టార్ అధికారులను నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారులు, ఎన్నికల తహసీల్దార్ మధూకర్ పాల్గొన్నారు.

జెండా ఊపి 5-కే రన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ఓటు హక్కు వినియోగించుకోవాలి

కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ఆసిఫాబాద్ టౌన్, మే 10 : ఈ నెల 13న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు 5-కే రన్‌ను జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఏఎస్పీ ప్రభాకర్‌రావుతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే టోల్ ఫ్రీ నం.1950కు, సీ-విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, జిల్లా అధికారులు, యువతీయువకులు, విద్యార్థులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అటవీ అధికారులు X పోడు రైతులు

- తుంగెడ గ్రామ శివారులో ఘర్షణ
- పరస్పర దాడుల్లో ఇరువురికి స్వల్పగాయాలు
- విచారణ చేపట్టిన డీఎస్పీ సదయ్య
- 11 మంది రైతులపై కేసులు

తుంగెడ శివారులో పత్రాలు పరిశీలిస్తున్న ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య

రెబ్బెన, మే 10 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం తుంగెడ గ్రామ శివారులోగల 417 కంపార్టుమెంట్‌లోని భూమి లో శుక్రవారం అటవీశాఖ అధికారులు, పోడు రైతులకు మధ్య ఘర్షణ జరిగింది. పోడు భూముల విషయమై నెల రోజులుగా ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరుగుతుండగా, శుక్రవారం చిలికి చిలికి గాలివానలా మారి ఒకరిపై ఒకరు దాడులు చేసుకునే పరిస్థితి వచ్చింది. తుంగెడ గ్రామానికి చెందిన పలువురు రైతులకు 1988లో అప్పటి సర్కారు భూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా పట్టాలు అందించింది. అప్పటి నుంచి రైతులు ఆ భూముల్లో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో పలువురు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లగా, సదరు భూముల్లో చెట్ల పొదలు పెరిగాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత కొందరికి పట్టాపాసు పుస్తకాలు మంజూరు కాగా, మరి కొందరికి ఇవ్వలేదు. ఈ విషయమై రైతులు కలెక్టర్, తహసీల్దార్ దృష్టికి తీసుకవెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. ఈ క్రమంలో కొన్ని రోజులుగా అక్కడి భూముల్లో సాగు కోసం రైతులు చెట్లు నరికి వేస్తుండగా, అటవీశాఖ అధికారులు అడ్డుకుంటూ వస్తున్నారు. పలుమార్లు అటవీశాఖ అధికారులు, రైతులకు మధ్య చర్చలు, సమావేశాలు జరిగినా సమస్యకు పరిష్కారం లభించలేదు. జాయింట్ సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములు, అటవీశాఖ భూములేవి తేల్చాల్సి ఉండగా, అధికారులు కాలయాపన చేయడంతో సమస్య జఠిలమైంది. పోడు వ్యవసాయం చేసేందుకు యత్నించిన పలువురు రైతులపై అటవీశాఖ అధికారులు కేసులు నమోదు చేసి, 41(ఏ) సీఆర్పీసీ నోటీసులు జారీ చేశారు. అయితే ఆ నోటీసులు తీసుకునేందుకు రైతులు నిరాకరించారు. ఈ క్రమంలో శుక్రవారం అటవీశాఖ అధికారులు, రైతుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకొని ఘర్షణకు దారితీసింది. పలువురు అధికారులు, రైతులకు స్వల్పగాయాలయ్యాయి. రెబ్బెన పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. రెబ్బెన ఇన్‌చార్జి రేంజ్ అధికారి శ్రీధరాచారి ఫిర్యాదు మేరకు 11 మంది రైతులపై కేసు నమోదు చేసినట్లు రెబ్బెన ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. సుమారు 30 మంది రైతులు సైతం ఫిర్యాదు చేయగా, విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. రెబ్బెన సీఐ చిట్టిబాబు, ఎస్ఐ చంద్రశేఖర్ ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ విషయాన్ని ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్యకు ఫోన్ ద్వారా తెలపడంతో ఆయన కూడా అక్కడికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్ఎఫ్‌డీపీటీ శాంతారాం, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్‌కుమార్ గాయపడిన అటవీ శాఖ అధికారులను పరామర్శించారు.

అటవీ అధికారులపై దాడి దారుణం

మంచిర్యాల ఏసీసీ, మే 10 : తుంగెడ అటవీ ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బందిపై గొడ్డళ్లు, కర్రలతో దాడి చేయడం దారుణమని అటవీ అభివృద్ధి సంస్థ (టీఎస్ఎఫ్‌డీసీ) మంచిర్యాల ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో ఖండించారు. చట్టంలో లోపాల వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని తెలిపారు. క్షేత్ర స్థాయిలో పని చేసే అటవీ శాఖ సిబ్బందికి ప్రభుత్వం, అటవీశాఖ అండగా నిలవాలని, ఇలాంటి ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

కార్పొరేట్ ఓనర్‌కు కార్మికుల కష్టాలేం తెలుసు

- కాంగ్రెస్, బీజేపీ విధానాల వల్లే సింగరేణి కార్మికుల సంఖ్య తగ్గింది
- ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న బీఆర్ఎస్ వెంటే నడవాలి
- టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

శ్రీరాంపూర్, మే 10 : పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, కార్పొరేట్ ఓనర్ వంశీకి కార్మికుల కష్టాలు ఏం తెలుసునని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏరియా ఇన్‌చార్జి పెట్టం లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల ఇబ్బందులను కళ్లారా చూసిన కొప్పుల ఈశ్వర్ వెంటే కార్మికవర్గం నడవాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండి కూడా బొగ్గు గనుల వేలం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసిందని, కార్మికులు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపిందని, అందుకే సింగరేణి వ్యాప్తంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల గెలుపుకోసం యూనియన్ కృషి చేస్తుందన్నారు. గనుల వేలం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో పోరాడేందుకు పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల విధానాలతోనే సింగరేణిలో కార్మికుల సంఖ్య తగ్గుతూ వచ్చిందన్నారు. గోల్డెన్ హ్యాండ్ షేక్, స్వచ్ఛంద పదవీ విరమణ పథకాలతో కార్మికులకు డబ్బులు ఎరజూపి బలవంతంగా సంస్థ నుంచి గెంటి వేశారని గుర్తు చేశారు. జాతీయ కార్మిక సంఘాలు సంతకాలు చేసి వారసత్వ ఉద్యోగాలు పోగొట్టారని ఆరోపించారు. వారసత్వ ఉద్యోగాలు రద్దు కావడం వల్ల 60 వేల మంది ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ కార్మికులపై ప్రేమతో కారుణ్య ఉద్యోగాలు కల్పించారని చెప్పారు. కార్మికుల పెన్షన్ విధానంలో మార్పు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ సభ్యులు కే సురేందర్‌రెడ్డి, పానగంటి సత్తయ్య, పొగాకు రమేశ్, అన్వేష్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, నాయకులు తిరుమల్‌రావు, హరీశ్, రవి, పోషం, వెంకట్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, టీ నరేశ్ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టీబీజీకేఎస్ అధ్యక్షుడు రాజిరెడ్డి